క్లుప్తంగా

సిరిమానోత్సవం ప్రారంభం



సిరుమానును తీసుకువస్తున్న భక్తులు

జలుమూరు: మండల కేంద్రంలో సిరిమాను ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదిలక్ష్మి అమ్మవారి (సిరిమాను) చెట్టును షరాబు(పూజారి) ఎంపిక చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. తిరువీధి ఉత్సవం నిర్వహించి గ్రామంలోకి ఆహ్వానించారు. సిరుమానును గ్రామం మధ్యలో ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో ఉంచారు. మంగళవారం శిరిమానును అంగరంగ వైభంగా తిరువీధి నిర్వహించి కానుకులు, మొక్కులు చెల్లిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. సుమారు 13 ఏళ్ల తర్వాత ఈ పండగ నిర్వహించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు రమణమూర్తి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోవిలాం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, సూర్య ట్రస్టు పౌండర్ పూజారి రమణమూర్తి అన్నారు. మండలంలోని కోవిలాం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించటం వల్ల పొందే ప్రయోజనాలను కుటుంబ సభ్యులకు వివరించారు. డిజిటల్ విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అందించటం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు.

జీడి పిక్కలు కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

కొత్తూరు: జీడి పిక్కలను రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. కొత్తూరులో సీపీఎం సమావేశం ఆదివారం నిర్వహించారు. దళారుల చేతిలో జీడి పిక్కల రైతులు నష్టపోతున్నారన్నారు. జీడి పప్పు ధరలు పెరుగుతున్నా.. జీడి పిక్కల ధరలు మాత్రం పెరగకపోవడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. జీడి పిక్కలు 80 కిలోల బస్తా రూ.16వేలకు కొనుగోలు చేయాలన్నారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం పూర్తిస్థాయిలో అందంచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే దశల వారిగా ఉద్యమాలకు నిర్వాసితులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాద్, సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, తెల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిక్షణతో ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ రవికుమార్

జలుమూరు: విద్యార్థులకు వేసవి సెలవుల్లో కష్టతరమైన సబ్జెక్టుల పట్ల ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా రానున్న విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధిస్తారని యలమంచిలి హెచ్ఎం రఘు అన్నారు. పదో తరగతి విద్యార్థులకు 40 రోజుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. వీటి కోసం సర్పంచ్ మెండ రవికుమార్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర ఫర్నిచర్ అందిచడం గొప్ప విషయమన్నారు. రవికుమార్‌ను ఇతర సర్పంచ్‌లు కూడా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జెమ్స్ ఆస్పత్రి రాగోలు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. నిపుణులైన వైద్యులు వచ్చి తనిఖీలు చేస్తారన్నారు.

సంతోషం పదింతలు

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం



హిరమండలం: హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

హిరమండలం: హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రతిభను కనబరిచారు. 135 మందికి 106 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.హాసనీ, పి.ఢిల్లేశ్వరరావు 581 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. బర్రి తేజేశ్వరరావు 577, శ్రీహర్షని 571, కె.తేశ్వరరావు 566, భరత్ 561, పి.సాయిగణేష్ 557, బి.మేఘన 556 మార్కులతో పాసయ్యారు. 16 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించారు. ఉత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ కె.రాంబాబు అభినందించారు. హెచ్ఎం యు.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కేజీబీవీలో విద్యార్థినుల సత్తా

హిరమండలం: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలం విద్యార్థినులు సత్తా చాటారు. 42 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.వనిత 566, బి.శైలజ 565, బి.ప్రవలిక 558 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు .500 మార్కులకు పైబడి 12 మంది విద్యార్థినులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు కేజీబీవీ ప్రత్యేక అధికారి కృష్ణవేణి, ఉపాధ్యాయులు అబినందించారు.

శతశాతం ఉత్తీర్ణత

హిరమండలం: మండలంలోని తంప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థులకు 21మంది ఉత్తీర్ణత సాధించారు. జి.పూజిత 570, ఆర్.దేవీ శంకర్, ఎం.జ్యోత్స్న 563, ఎం.భగవాన్ 548 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆరుగురు 500 మార్కులకు పైబడి సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు హెచ్ఎం గవర ఉమారాజు, స్థానిక ఎంపీపీ తూలుగు మేనక, సర్పంచ్ గణపతి, పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

మెరిసిన గ్రామీణ కిరణం

సరుబుజ్జిలి: పదో తరగతి ఫలితాల్లో రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గేదెల రోజారమణి 573 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. కొండవలస గ్రామంలోని పేద కుటుంబంలో పుట్టి మార్కులు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించింది. తండ్రి శ్రీనివాసరావు ఇదివరకే మృతి చెందారు. తల్లి రమణమ్మ కూలీ పనులు చేసుకొని కుమార్తెను చదవిస్తోంది. ట్రిపుల్ ఐటీ చదువుకుని ఉన్నతస్థాయిలో స్థిరపడి మంచిపేరు ప్రతిష్టలు సాధిస్తానని బాలిక తెలిపారు.

సత్తా చాటిన రైతు కూలీల బిడ్డలు

నరసన్నపేట: మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులు సత్తా చాటారు. నరసన్నపేట (బోర్డు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదుల సంఖ్యలో 550 పైగా మార్కులు పొందారు. ఉర్లాం, సత్యవరం, మాకివలస స్కూళ్లల్లో కూడా రైతు బిడ్డలు 500 పైగా మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సీ వర్గానికి చెందిన మచ్చు అభిషేక్ 580 మార్కులతో మండలంలోనే టాపర్‌గా నిలిచాడు. తండ్రి ఇదివరకే మృతి చెందారు. తల్లి టైలర్‌గా పనిచేస్తూ కుమారిడిని చదివిస్తోంది. ఇదే స్కూల్లో బీన సూర్యతేజ 565 మార్కులు పొందారు. మరో 18 మంది 500 పైగా మార్కులు సాధించారు. మాకివలస స్కూల్లో యాళ్ల భార్గవరాజు 570 మార్కులతో పాసయ్యారు. బొరిగివలస స్కూల్లో వాన వాగ్దేవి 553 మార్కులు పొందారు. మడపాం స్కూల్లో యు.షరిన్ బాను 556 మార్కులు సాధించారు. కంబకాయ స్కూల్లో శిమ్మ రాఘువ, కింజరాపు చైతన్య లక్ష్మి 563 మార్కులు పొందారు. నరసన్నపేట బోర్డు పాఠశాలలో మజ్జి గౌతమి వర్షిని 574, పి.లత, బొమ్మాళి దర్శిణి 570 మార్కులతో పాసయ్యారు. ఉర్లాం స్కూల్లో బట్న సుధాకర్ 575 మార్కులు, ఎన్ని హారిక 566 మార్కులు పొందారు.

మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

పోలాకి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మెరిశారు. ఇప్పటికే పలుపోటీ పరీక్షలతోపాటు, ఇంటర్ ఫలితాల్లో సైతం సత్తాచాటారు. గొలివి ప్రమీలాసఖి 584 మార్కులు సాధించింది. పాఠశాలలో 100 మందికి 99 మంది ఉత్తీర్ణత సాధించారు. 96 మంది ఫస్ట్‌క్లాస్ మార్కులు తెచ్చుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.

492 మంది ఉత్తీర్ణత..

బూర్జ: మండలంలోని 11 హైస్కూళ్ల నుంచి 540 మంది విద్యార్థులకు 492 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్ నుంచి 100 మందికి 96 మంది ఉత్తీర్ణత (96 శాతం) సాధించారు. పొన్నాడ పల్లవి 554 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో బాడాన లిఖిత 552 మార్కులతో నిలిచింది.

విద్యార్థులు రాణించాలి

పాతపట్నం: ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించాలని వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ అన్నారు. పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మిట్టు మహాపాత్రోకు (594) పదో తరగతిలో జిల్లా మొదటిస్థానంలో నిలిచారు. మిట్టు ఇంటి వద్ద వైస్ఎంపీపీ ఆదివారం సత్కరించారు. వ్యాపారవేత్త సిరిపురం తేజేశ్వరరావు, బీజేపీ నాయకుడు దుక్క శ్రీకాంత్, నీలమణిదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు జి.వెంకటరమణ, పలువురు నాయకులు మిట్టును సత్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు టంకాల సుధాకర్, పడ్డ నేతాజీ, ఎం.వరదరాజు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మిట్టును అభినందించిన ఎమ్మెల్యే

పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 594 మార్కులు సాధించిన పాతపట్నంకు చెందిన మిట్టు మహాపాత్రోకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభినందించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ప్రభుత్వం పాఠశాలలో చదివిన మిట్టు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఆమదాలవలస: పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు అధిక శాతం మార్కులతో సత్తాచాటారు.



ఎం.హాసనీ (581) హిరమండలం



పొన్నాన ఢిల్లేశ్వరరావు (581) హిరమండలం



బి.వనిత (566) హిరమండలం



జి.పూజిత (570) హిరమండలం



గేదెల రోజారమణి (573) సరుబుజ్జిలి



ముచ్చ అభిషేక్ (580) నరసన్నపేట



మజ్జి గౌతమి వర్షిణి (574) నరసన్నపేట



పి.లలిత (570) నరసన్నపేట



యాళ్ల భార్గవరాజు (570) నరసన్నపేట



గొలివి ప్రమీలాసఖి (584) పోలాకి



బాడాన లిఖిత (552) బూర్జ



పొన్నాడ పల్లవి (554) బూర్జ



కె.తేజేశ్వరరావు (566) హిరమండలం



పాతిన రాకేష్ (589) ఆమదాలవలస



ఎం. సంజయ్ (588) ఆమదాలవలస



ఎం.అమృత (588) ఆమదాలవలస



చింతాడ ఇంద్రావతి (587)ఆమదాలవలస



జి.జోత్స్న (585) ఆమదాలవలస



దోల గౌతమి (582) ఆమదాలవలస



బొడ్డేపల్లి హేమశేకర్ (581)ఆమదాలవలస



పాతపట్నం: మిట్టును సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ ప్రదీప్



నరసన్నపేట: ఉర్లాం స్కూల్లో 575 మార్కులు సాధించిన బట్న సుధాకర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

భక్తిశ్రద్ధలతో ఆలయాల ప్రతిష్ట



సారవకోట: బూర్లె కోసం కొంగులు చాపుతున్న మహిళలు



కొత్తూరు: బూర్లెను కాస్తున్న భక్తులు

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామంలో ఆదివారం ఆసిరితల్లి గ్రామ దేవత ఆలయ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం నుంచి జరుగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం గోపురం మీద బూర్లె వేసి వాటిని అందుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. నిర్వాహకులు ఇప్పిలి మాధవరావు, ఇప్పిలి బాబూరావు, ఆంజనేయ ప్రసాద్, తాతన్నాయుడు, బాల, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హంస కాలనీలో..

కొత్తూరు: మండలంలోని హంస కాలనీలో విశాలాక్ష్మి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. మహా శివలింగ ప్రతిష్ట, శిఖర స్థాపన, ధ్వజస్తంభం, తులసికోటలు ఘనంగా ప్రతిష్ఠంచారు. శిఖరంపై వేసిన బూర్లెను పట్టేందుకు భక్తులు పోటీపడ్డారు. కోలాటం ఆకట్టుకుంది. అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.



సారవకోట: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న రెడ్డి రామారావు, తదితరులు

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ నిధులు తీసుకువస్తున్నారని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వీరు మాట్లాడారు. పాతపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వంశధార జలాలను అందించేందుకు రూ.265 కోట్లు నిధులు తెచ్చారని గుర్తుచేశారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం చెల్లించేందుకు రూ.216.72 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే రెడ్డి శాంతికి దక్కిందన్నారు. నియోజవర్గంలోని ఐదు మండలాల్లో అనేక అభివృద్ధి పనులు చేశారని వివరించారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అధించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు విని మోసపోతే సంక్షేమ పథకాలు పొందలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతీ ఒక్కరు మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తి, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరరావు, లుకలాపు సుధీర్, ముద్దాడ లక్ష్మణరావు, ముగడ జనార్దన, తలసముద్రం శోభన్‌బాబు, రెడ్డి లక్ష్మణరావు, రెడ్డి సీతారాం, సవర అనపయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చెవిటమ్మతల్లి ఉత్సవాలు

ఆమదాలవలస: పట్టణంలోని మెట్టక్కివలస ప్రాంతంలో గల చెవిటమ్మ తల్లి గ్రామదేవత మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ అమ్మవారి ఘటాన్ని తలపై మోసి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు పేడాడా వైకుంఠరావు, రవికాంత్, ముత్తావిజయ్, హేమంత్, విజయరామరాజు, భక్తులు పాల్గొన్నారు.



ఘటాన్ని మోస్తున్న సువ్వారి గాంధీ

త్రినాథస్వామికి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హిరమండలం: మండలంలోని అంబావల్లిలో గల త్రినాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ మాసం పౌర్ణమి తరువాత ఆదివారం పురస్కరించుకుని భుక్తులు వేకువ జామునుంచే బారులు తీరారు. హిరమండలం, ఎల్ఎన్‌పేట, పాతపట్నం మండలాలతోపాటు ఒడిశా ప్రాంతం నుంచి భక్తులు వచ్చి పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పోతురాజు స్వామికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

హిరమండలం: పాతహిరమండలంలో గ్రామ దేవత నీలమణి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సోదరుడు పోతురాజుస్వామి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వారం రోజులుగా అమ్మవారి పండగలు కొనసాగుతున్నా యి. బంధువులు, స్నేహితులు గ్రామాలకు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

ఘనంగా వెంకన్న కల్యాణం

పొందూరు: మండలంలోని తండ్యాం పంచాయతీ మన్నెపేట కొండపై ఉన్న పద్మావతి అలివేలు మంగమ్మ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఆదివారం అర్చకులు పొందూరు శ్రీనివాసాచార్యులు, చిలుకూరి శ్రీనివాసరావు, గన్నవరపు నాగేశ్వరశర్మ, గన్నవరపు రాంబాబులు ఘనంగా నిర్వహించారు. పొందూరు, తండ్యాం, గూనానపేట, బొట్లపేట, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

తురకపేటలో అన్నదానం

ఆమదాలవలస రూరల్: మండలంలో తురకపేట గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు వేదపండితులు ఆరవెల్లి భాస్కరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష హోమాలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హిరమండలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కుల, మత, రాజకీయ వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాల లబ్ధిని అందించిన ఘనత సీఎం జగన్‌కు చెందుతుందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పార్టీ నాయకులు మీసాల రామారావు, టి.మురళి, యందవ ప్రసాద్, ఎం.శంకర్, జి.సురేష్, బి.శ్రీనివాసరావు, తోనంగి తౌడు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళి



సారవకోట: అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: అల్లూరి విగ్రహానికి పూలమాలను వేస్తున్న రామరాజు, తదితరులు

సారవకోట: అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిన్నాల వెంకట సత్యనారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగేశ్వరరావులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగాలవలస జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తంప రామారావు, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి ఆదర్శనీయుడు

ఎల్.ఎన్.పేట: బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని ఆదర్శనీయంగా తీసుకోవాలని రామరాజు చారటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పారశెల్లి రామరాజు అన్నారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాయలం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి ఆదివారం పూలమాల వేశారు. అల్లూరి చరిత్ర, పోరాట ప్రతిభను గుర్తు చేసుకున్నారు. బంగారు సంతోషి, ట్రస్టు సభ్యుడు వైశ్యరాజు చంద్రశేఖరరాజు పాల్గొన్నారు.

అమ్మవారి పండగలు ప్రారంభం

సారవకోట: మండలంలోని ధర్మలక్ష్మీపురం గ్రామంలో ఆదివారం నుంచి అమ్మవారి పండుగలు ప్రారంభమయ్యాయి. 12 ఏళ్ల తరువాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 16 వరకు పండుగలు నిర్వహిస్తారు. గ్రామంలో ఉజ్జిడి బండి తిప్పి ఉత్సవాలు ప్రారంభించారు. గ్రామ దేవత, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఉజ్జిడి బండి తిప్పన్న భక్తులు

సైబర్ నేరాలపై అప్రమత్తం

కొత్తూరు: సైబర్ నేరాలకు ప్రజలు, యువకులు మోసపోవద్దు అంటూ స్థానిక పోలీసులు ఆదివారం ఆటో ద్వారా ప్రచారం చేయించారు. ఉద్యోగాలు, రుణాలు ఇప్పిస్తామంటూ ఫోన్లకు కాల్స్ రావడం, లింకులు, ప్రత్యేక యాప్‌లు పంపిస్తారన్నారు. అటువంటి వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. వేసవి కాలం కావడంతో ఇంటికి తాళాలు వేసి వరండాల్లో నింద్రించాలన్నారు. ఒంటరిగా బయటకు వెళ్లిన మహిళలు బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎక్కువ రోజులు క్యాంపులు వెళ్లిన కుంటుంబాలు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ గోవింద తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

బూర్జ: మండలంలో గల తోటవాడ గ్రామంలో శేపాన ప్రకాశరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల సచివాలయల కన్వీనర్ గుమ్మడి రాంబాబు, జనసేన పార్టీ మండల కన్వీనర్ కొత్తకోట నాగేంద్ర ప్రారంభించారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట, తోటవాడ గ్రామాల జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అందిస్తామని నిర్వాహకులు సాయికుమార్, రాజేష్, స్వరూప్ తెలిపారు.